# ప్రజాకవి కాళోజీకి ఎంపీ వద్దిరాజు ఘన నివాళులు



**కొత్తగూడెం, సెప్టెంబర్ 9 (తెలంగాణ వాణి)** తెలంగాణ యాస, భాష, సాహిత్యం ద్వారా ప్రజల గొంతుకను ప్రపంచానికి చాటిచెప్పిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా కొత్తగూడెం తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన వేడుకల్లో రవిచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ.. మానవ హక్కులు, తెలంగాణ సాధన కోసం కాళోజీ జీవితాంతం పోరాడారని తెలిపారు. సాహిత్యం, సమాజానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా పద్మవిభూషణ్ పురస్కారం లభించిందన్నారు. కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి, ఆయన పేరిట పురస్కారం అందించే సంప్రదాయాన్ని కేసీఆర్ ప్రారంభించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఘనంగా కాళోజీ జయంతి

**కాళోజీ సేవలను, ఆశయాలను భావితరాలకు తెలియజేయాలి**



**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 9 (తెలంగాణ వాణి)** సింగరేణి ప్రధాన కార్యాలయంలోని హెచ్ఆర్డీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జీఎం (పర్సనల్, వెల్ఫేర్, సీఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ) కే. అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జీఎం (ఆర్అండ్‌డీ), ఇన్‌చార్జి జీఎం (సీపీపీ) సీహెచ్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాళోజీ చిత్రపటానికి సీహెచ్. శ్రీనివాస్, యూనియన్ నాయకులు, అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాళోజీ తన కవిత్వంతో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహిస్తున్నామని, కాళోజీ సేవలు, ఆశయాలను భావితరాలకు తెలియజేయడం అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్. పితాంబరరావు, సీఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవరావు, జీఎం (ఈఅండ్ఎం) యూజీ మైన్స్ కే. యాదయ్య, జీఎం (ఐఅండ్‌పీఎం) ఎం.వి. నరసింహారావు, డీజీఎంలు బి. శివకేశవరావు, ముకుంద సత్యనారాయణ, వివిధ విభాగాల జీఎంలు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

**బీఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ బండారి**





**కొత్తగూడెం, సెప్టెంబర్ 9 (తెలంగాణ వాణి)** శ్రావణమాసం బోనాల సందర్భంగా గాజుల రాజాం బస్తీలోని పోచమ్మ ఆలయంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి పాల్గొన్నారు. భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నదానం పవిత్రమైన సేవా కార్యక్రమమని, భారతీయ సంస్కృతిలో దీనికి విశిష్ట స్థానం ఉందన్నారు. "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అని, అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని పేర్కొన్నారు.

# ప్రజాకవి కాళోజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్



**కొత్తగూడెం, సెప్టెంబర్ 9 (తెలంగాణ వాణి):** తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ పిలుపునిచ్చారు. కాళోజీ జయంతిని పురస్కరించుకొని కొత్తగూడెం పాలిటెక్నిక్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ.. కాళోజీ కేవలం కవి మాత్రమే కాకుండా ప్రజా సమస్యలను తన రచనల ద్వారా ప్రశ్నించిన ఉద్యమకారుడని అన్నారు. అన్యాయం, అసమానతలు, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడే స్ఫూర్తిని ఆయన సాహిత్యం అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులు, పేదల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. యువత ప్రజా సమస్యలపై చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొరిమి సంజయ్, జిల్లా సమితి సభ్యుడు జున్ను రాజ్‌కమల్, నాయకులు నవ్య, హాసిని, సాత్విక, ప్రమీల, కళ్యాణి, వందన తదితరులు పాల్గొన్నారు.

# డైవర్షన్ రాజకీయాలు మానండి

**ప్రజా సమస్యలపై చర్చించండి!**

**అసెంబ్లీని కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గపోరుకు అడ్డాగా మార్చొద్దు**

**విద్యార్థుల ఫీజు బకాయిలు, భూముల సమస్యలు పరిష్కరించాలి**

**కొత్తగూడెంలో జనసేన నిరసన ప్రదర్శన**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 9 (తెలంగాణ వాణి):** ప్రజా సమస్యలపై చర్చించాల్సిన చట్టసభలను రాజకీయ విమర్శలు, పరస్పర ఆరోపణలకు వేదికగా మార్చడం సరికాదని జనసేన పార్టీ మండిపడింది. ప్రజల సమస్యలను పక్కనపెట్టి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ బుధవారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జనసేన నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. జనసేన జాతీయ అధ్యక్షుడు పవన్ కల్యాణ్, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. గడల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన బాధ్యత అధికార, ప్రతిపక్ష పార్టీలపై ఉందన్నారు. విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 22-ఏలో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించాలని, రైతులు, నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అవినీతిని అరికట్టి పారదర్శక పాలన అందించాలని, కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గపోరుకు అసెంబ్లీని వేదికగా మార్చొద్దని హితవు పలికారు. తెలంగాణకు రాజకీయ డ్రామాలు కాదని.. ప్రజల సమస్యలకు పరిష్కారమే అవసరమని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా రాజకీయ అంశాలతో అసెంబ్లీ సమయాన్ని వృథా చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో జనసేన ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుందని నాయకులు పేర్కొన్నారు. నిరసనలో సాధిక్ పాషా, మోదుగు జోగారావు, పుదారి శ్యామ్, అంజినాయుడు, రాము, సాంబ, సాయి, సంపత్, పాషా, రమేష్, బాలకృష్ణ, పులి, పండు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# డైవర్షన్ రాజకీయాలు మానండి

**అసెంబ్లీని కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గపోరుకు అడ్డాగా మార్చొద్దు**

**విద్యార్థుల ఫీజు బకాయిలు, భూముల సమస్యలు పరిష్కరించాలి**

## కొత్తగూడెంలో జనసేన నిరసన ప్రదర్శన



**కొత్తగూడెం, సెప్టెంబర్ 9 (అయాన్ టైమ్స్)** ప్రజా సమస్యలపై చర్చించాల్సిన చట్టసభలను రాజకీయ విమర్శలు, పరస్పర ఆరోపణలకు వేదికగా మార్చడం సరికాదని జనసేన పార్టీ మండిపడింది. ప్రజల సమస్యలను పక్కనపెట్టి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ బుధవారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జనసేన నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. జనసేన జాతీయ అధ్యక్షుడు పవన్ కల్యాణ్, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. గడల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన బాధ్యత అధికార, ప్రతిపక్ష పార్టీలపై ఉందన్నారు. విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 22-ఏలో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించాలని, రైతులు, నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అవినీతిని అరికట్టి పారదర్శక పాలన అందించాలని, కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గపోరుకు అసెంబ్లీని వేదికగా మార్చొద్దని హితవు పలికారు. తెలంగాణకు రాజకీయ డ్రామాలు కాదని.. ప్రజల సమస్యలకు పరిష్కారమే అవసరమని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా రాజకీయ అంశాలతో అసెంబ్లీ సమయాన్ని వృథా చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో జనసేన ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుందని నాయకులు పేర్కొన్నారు. నిరసనలో సాధిక్ పాషా, మోదుగు జోగారావు, పుదారి శ్యామ్, అంజినాయుడు, రాము, సాంభ, సాయి, సంపత్, పాషా, రమేష్, బాలకృష్ణ, పులి, పండు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# డైవర్షన్ రాజకీయాలు మానండి

**అసెంబ్లీని కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గపోరుకు అడ్డాగా మార్చొద్దు**

## కొత్తగూడెంలో జనసేన నిరసన ప్రదర్శన



**కొత్తగూడెం, సూర్యోదయ వార్త** : ప్రజా సమస్యలపై చర్చించాల్సిన చట్టసభలను రాజకీయ విమర్శలు, పరస్పర ఆరోపణలకు వేదికగా మార్చడం సరికాదని జనసేన పార్టీ మండిపడింది. ప్రజల సమస్యలను పక్కనపెట్టి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ బుధవారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జనసేన నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. జనసేన జాతీయ అధ్యక్షుడు పవన్ కల్యాణ్, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. గడల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన బాధ్యత అధికార, ప్రతిపక్ష పార్టీలపై ఉందన్నారు. విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 22-ఏలో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించాలని, రైతులు, నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అవినీతిని అరికట్టి పారదర్శక పాలన అందించాలని, కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గపోరుకు అసెంబ్లీని వేదికగా మార్చొద్దని హితవు పలికారు. తెలంగాణకు రాజకీయ డ్రామాలు కాదని.. ప్రజల సమస్యలకు పరిష్కారమే అవసరమని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా రాజకీయ అంశాలతో అసెంబ్లీ సమయాన్ని వృథా చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో జనసేన ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుందని నాయకులు పేర్కొన్నారు. నిరసనలో సాధిక్ పాషా, మోదుగు జోగారావు, పుదారి శ్యామ్, అంజినాయుడు, రాము, సాంభ, సాయి, సంపత్, పాషా, రమేష్, బాలకృష్ణ, పులి, పండు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.అన్నప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వొడితల ప్రణవ్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రణవ్ బాబు మరింత కాలం ప్రజాసేవలో కొనసాగాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు